# Visalandhra

# రిటైర్ అయిన తరువాత ప్రణాళికతోనే చక్కని జీవితం



హైదరాబాద్ (వి.వి) : ఫ్యూచర్ ఆఫ్ రిటైర్మెంట్ : ది పవర్ ఆఫ్ ప్లానింగ్ పేరిట నిర్వహించిన అధ్యయనాన్ని కెనరా హెచ్ఎస్‌బీసీ ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ నేడిక్కడ ఆవిష్కరించారు. ఈ అధ్యయనంలో పలు విశేషాలు వెల్లడయ్యాయి. ఈ అధ్యయనం ప్రకారం, అంతర్జాతీయంగా ప్రతీ ఐదుగురిలో ఒకరికి తమ రిటైర్మెంట్ సమయంలో ఏది తమ ప్రధాన ఆదాయవనరుగా ఉంటుందో తెలియదు. 41శాతం మంది తాము రిటైర్‌మెంట్‌కు అంతగా సన్నద్ధం కాలేదని భావిస్తుంటారు. రిటైర్ అయిన తరువాత తగు విధంగా తమ ఆర్థిక అవసరాలను తీర్చులేక పోతున్నామని 64శాతం మంది అంగీకరించారు. మొత్తం 17దేశాల్లో ఈ అధ్యయనాన్ని నిర్వహించారు. సర్వేలో పాల్గొన్న భారతీయులు మాత్రం ఎంతో ఆశావహ దృక్పథంతో కన్పించారు. రిటైర్ అయిన తరువాత ఎదురయ్యే ఆర్థిక ఇబ్బందుల నుంచి అంతగా ఆందోళన చెందని అత్యుత్తమ ప్రణాళిక వేత్తలుగా కనిపించారు. తమ రిటైర్‌మెంట్‌ను సమర్థంగా ఎదుర్కొనేందుకు ఆర్థికంగా తగిన రీతిలో సన్నద్ధంగా ఉన్నట్లు 74శాతం మంది భావిస్తున్నారు. ఈ విషయంలో ఆసియా పసిఫిక్‌లో భారతీయులు ద్వితీయస్థానం పొందడం విశేషం. పదవీ విరమణ అనంతర జీవితంలో తాము తమ తల్లి దండ్రుల కంటే కూడా మెరుగైన జీవితాన్ని గడపగలమని 69శాతం మంది భావించారు.

భారతదేశంలో మాత్రం తాము వృద్ధాప్యంలో నాటి పరిస్థితులను తట్టుకోగలమో లేదో అనే బాధను 51శాతం మంది వ్యక్తం చేశారు. ప్రతీ పదిమందిలో ఒకరు విరమణ ఆనంతరం కూడా తమ అవసరాలు తీర్చుకునేందుకు గాను ఉద్యోగం చేయాలని భావిస్తున్నారు.